AP POSTAL H/RMY/101/2018-20


కోస్తా ఎన్‌కౌంటర్

తెలుగు దినపత్రిక

సంపుటి : 3 సంచిక : 217 | శనివారం, జనవరి 12, 2019 | Contact : 8919754345 | costaencounter@gmail.com Costaencounterofficial | పేజీలు : 4 | వెల : 3/-

Published from Rajamahendravaram, Circulated in East, West Godavari, Vijayawada, Guntur, Visakhapatnam & Srikakulam

చదువుల కార్ఖానాలో.. సమిధలు





విద్యలేనివాడు వింతపశువు.. ఇది ఒకప్పటిమాట. చదువుకొన్న పశువులుగా నేటి తరం. ఇది ఇప్పటి మాట . విద్యాగంధం మనిషిని ఉత్తమ వ్యక్తిత్వం , మానసిక ధైర్యం కలిగిన శక్తిగా తీర్చిదిద్దాలి. జీవితమనే సముద్రాన్ని ఎదురీదే ధైర్యాన్ని అందించాలి. సమాజంలో ఉన్నత విద్యావంతుడిగా ఉత్తమ జీవితాన్ని సాగించే జ్ఞానాన్ని పంచాలి. అటువంటి విద్య ప్రతి ఒక్కరికి వెలుగును అందిస్తుంది. కానీ ప్రస్తుత సమాజంలో విద్య .. వ్యాపారంగా మారిపోయి భావిభారత పౌరుల భవిష్యత్తుకు సవాలు విసురుతుంది.

- విద్యావ్యాపారంలో నలిగిపోతున్న ప్రాణాలు
- కార్పోరేట్ యాజమాన్యాల ఆశల సౌధాలు
- తల్లిదండ్రుల కోరికల గుర్రాలకు బలి పశువులు
- వ్యక్తిత్వం, స్వాభిమానాలకు విలువలేని విద్య

కోస్తాఎన్‌కౌంటర్ ప్రత్యేకప్రతినిధి, రాజమహేంద్రవరం : కొందరు తల్లిదండ్రులు , కార్పోరేట్ విద్యాసంస్థల ఆశలను తీర్చే మర మనుష్యులుగా నేటి యువతరాన్ని మార్చేస్తుంది. డబ్బులు ఎలా సంపాదిస్తున్నామో తెలీని స్థితిలో తల్లిదండ్రులు, కార్పోరేట్ కాలేజీలు ఉంటే .. ఎందుకు చదువుతున్నామో స్పష్టత లేని స్థితిలో యువతరం కొట్టుకుపోతోంది. మంచి చెడులను వివరించే పెద్దవాళ్ల అమూల్యమైన సలహాలు, సూచనలు కూడా కాలగర్భంలో కలసిపోతున్నాయి. చిన్న కుటుంబాల సంఖ్య పెరగడం, పెద్ద కుటుంబాలు విచ్ఛిన్నం కావడంతో సమాజంలో ప్రమాదకరమైన కుటుంబ వ్యవస్థకు బీజాలు పడ్డాయి. ప్రమాదకరమైన కుటుంబ వ్యవస్థ అని ఎందుకు అనాల్సివస్తుందంటే.. భార్యభర్తలు, ఇద్దరు పిల్లలతో చింతలేని కుటుంబం, చిన్న కుటుంబం అని చెప్పుకోవడానికి అయితే బాగుంది కానీ, ఎంతో అమూల్యమైన మానవ సంబందాలు మాయమవుతున్న విషయం ఈ సమాజం గుర్తించలేదు. దీంతో పిల్లలకు మంచి,చెడుల వ్యత్యాసం, విలువల పాఠాలు , సాంప్రదాయాల గురించి చెప్పే పెద్దలే కరువయ్యారు. తల్లిదండ్రులు ఇద్దరు మరమనుష్యుల్లా ధనార్జన కోసం రోజంతా కష్టపడుతూ వుంటే.. పిల్లలు మాత్రం అరచేతిలోకి చేరిన ఇంటర్‌నెట్,స్మాట్‌ఫోన్ల ప్రపంచంలో విహరిస్తున్నారు. బాల్యం ఛాయలు కౌమారదశకు రాకుండానే వలపు పాఠాలు వల్లేవేస్తున్నారు. కళాశాలకు వెళ్లి శ్రద్దతో విద్యాబుద్దులు నేర్చుకొని జీవితంలో లక్షలు సంపాదించే ఉద్యోగం తమ పిల్లలకు రావాలంటూ తల్లిదండ్రులు .. తమ కార్పోరేట్ కళాశాలల గొప్పలు చెప్పుకోవడానికి యాజమాన్యాలు విద్యార్థులను మిషన్లమాదిరిగా దారుణంగా వత్తిడి పెంచుతున్నారు. కళాశాలకు వెళ్లి చదువుకునే విద్యార్ధుల పట్ల తల్లిదండ్రులకు, విద్యాసంస్థల యాజమాన్యాలకు, గురువులకు నమ్మకం సన్నగిల్లుతుందంటే ఎంతటి దారుణ పరిస్థితుల్లో విద్యావిధానం కొనసాగుతుందో అర్ధం చేసుకోవచ్చు. పిల్లలను ప్రాణమున్న మనుష్యులుగా కాకుండా యంత్రాలుగా తయారుచేస్తున్న విద్యావిధానం ఈ సమాజానికి ఏం సందేశం ఇస్తుందో మేధావులు,విద్యావంతులు ఆలోచించాలి.

ప్రాణాలతో .. చెలగాటం

రాజమండ్రిలో సంహిత కళాశాలలో విద్యనభ్యసిస్తున్న స్వరూప అనే విద్యార్ధిని కళాశాలకు ఒక అరగంట ఆలస్యంగా వచ్చింది. దీంతో కళాశాలలోని నిర్వాహకులు లేదా అధ్యాపకులు లోపలికి అనుమతించలేదు. 11 గం.లవరకు ఎంత బ్రతిమిలాడిన స్వరూపను - మిగతా 2లో..

టిడిపి, వైసిపి వర్గీయుల మధ్య ఘర్షణ



కోస్తాఎన్‌కౌంటర్, కైకలూరు : కృష్ణా జిల్లా ఉయ్యూరు మండలం పెద ఓగిరాలలో నిర్వహించిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో రసాభాస నెలకొంది. ఎమ్మెల్యే బోడెప్రసాద్, ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్ హజరై సభ నిర్వహిస్తుండగా అదే సభకు వైకాపా జిల్లా అధ్యక్షుడు కొలుసు పార్ధసారధి హాజరయ్యేందుకు ప్రయత్నించారు. గురువారం ఉయ్యూరులో జరిగిన గ్రామసభలో ఇదే విధంగా హాజరైన సారథి, బోడె ప్రసాద్ కు మధ్య వాగ్వాదాలు, తోపులాటలు చోటుచేసుకున్నాయి. ఈ నేపథ్యంలో మరోమారు అదే ఘర్షణలు కొనసాగుతాయని ఊహించిన పోలీసులు గ్రామానికి వచ్చే మార్గంలో జాతీయ రహదారిపై భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అక్కడకు చేరుకున్న పార్ధసారధిని లోపలకు పంపకుండా అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బోడెప్రసాద్ సభ నుంచి తిరిగి వెనక్కి వెళ్లిపోయేందుకు జాతీయ - మిగతా 2లో..

పింఛనుదారులకు చంద్రబాబు సంక్రాంతి కానుక

వృద్ధులు, వితంతువులు పింఛను సొమ్ము రెట్టింపు



కోస్తాఎన్‌కౌంటర్, నెల్లూరు : ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పింఛనుదారులకు సంక్రాంతి కానుక అందించారు. నెలనెలా వృద్ధులు, వితంతువులకు ఇస్తున్న పింఛను సొమ్ము రెట్టింపు చేస్తున్నట్టు ప్రకటించారు. రాష్ట్రంలోని ప్రజలకు ఇదే తన సంక్రాంతి కానుక అని తెలిపారు. పాత, కొత్త పింఛన్లు కలిపి ఫిబ్రవరి నెలలో రూ.3వేలు అందిస్తామన్నారు. మార్చి నుంచి అంతా రూ.2 వేలు పింఛను తీసుకుంటారని స్పష్టం చేశారు. నెల్లూరు జిల్లా పర్యటన సందర్భంగా బోగూరులో నిర్వహించిన 'జన్మభూమి - మాఊరు' కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తాము అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలోని వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులెవరూ అధైర్యపడొద్దని అప్పట్లో రూ.200గా ఉన్న పింఛనును రూ.1000కి పెంచామన్నారు. దాన్ని మరోసారి రెట్టింపు చేస్తూ జనవరి నుంచి నెలనెలా రూ.2వేలు చొప్పున ఇవ్వనున్నట్టు ప్రకటించారు. ఇంటికి పెద్ద కొడుకుగా ఉంటానని భరోసా ఇచ్చానని గుర్తు చేశారు. నెలనెలా ఉద్యోగులకు ఎలాగైతే జీతాలు వస్తాయో.. అదే తరహాలో పింఛన్లు అందించిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. వ ృద్ధులు, వితంతువులు వయోభారంతో, మందులు కొనుక్కొనేందుకు సైతం ఇబ్బందులు పడుతున్నారని, వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొనే పింఛన్లు పెంచామన్నారు. ఎంత ఖర్చయినా పర్వాలేదని, పేదల సంక్షేమమే తనకు ముఖ్యమని చెప్పారు. సంపద సృష్టించి రాష్ట్ర ఆదాయాన్ని పెంచుతానని.. తిరిగి ఆ సంపదను ప్రజలకే పంచుతానని చంద్రబాబు తెలిపారు. ప్రతినెలా ఇచ్చే పింఛను సొమ్ము రెట్టింపు కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా 54లక్షల మంది పింఛనుదారులకు లబ్ధి చేకూరనుంది.



జనసేనతో కలిసి పోటీ : సీపీఎం

కోస్తాఎన్‌కౌంటర్, విశాఖ పట్నం : రానున్న సాధారణ ఎన్నికల్లో జనసేనతో కలిసి వామపక్ష పార్టీలు పోటీ చేయనున్నాయని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మధు స్పష్టం చేశారు. విశాఖలోని పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పవన్ ప్రజలకు సేవ చేసేందుకు వచ్చారని, తమ కూటమి ద్వారా ప్రత్యామ్నాయం తీసుకొస్తామని వివరించారు. ఈ నెల 18, 19, 20 తేదీల్లో ఏ నియోజకవర్గం నుంచి ఎవరు పోటీ చేయాలన్న దానిపై చర్చిస్తామని ప్రకటించారు. రాష్ట్రంలో తెలుగు దేశం ప్రభుత్వానికి ప్రజల మద్దతులేదన్నారు. అదే విధంగా ఇటీవలి ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా దళితులు భారతీయ జనతా పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేశారన్నారు. అందుకనే అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్‌ను కేంద్రం చట్టం ద్వారా కల్పిస్తోందన్నారు. ప్రస్తుత తరుణంలో కూటముల వల్ల ప్రయోజనం లేదని, ఫెడరల్ ఫ్రంట్ వల్ల కూడా ఉపయోగం లేదన్నారు.



గ్రామీణ ప్రజల దాహార్తి తీర్చిన ఘనత టిడిపిదే

- నియోజకవర్గలో రూ.7.80 కోట్లలతో సమగ్ర మంచినీటి పథకాలు..

కోస్తా ఎన్ కౌంటర్, సర్పవరం : స్వచ్ఛమైన గోదావరి జలాలు కళ్ళు ఎదుట సముద్రంలో కలిసిపోతున్నా ఏమీ చేయని ప్రభుత్వాలకు కనువిప్పు కలిగేలా కాకినాడ తీరప్రాంత వాసులకు మంచినీటిని అందించి వారి దాహార్తిని తీర్చిన ఘనత పంచాయతీ రాజ్ మంత్రి నారా లోకేష్‌కి, టిడిపికే దక్కుతుందని కాకినాడ రూరల్ శాసనసభ్యులు పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి స్పష్టం చేశారు. కాకినాడ రూరల్ రమణయ్య పేట పంచాయతీ పరిధిలో, రాయుడు పాలెం గ్రామంలో 21 లక్షలతో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంకును ఎమ్మెల్యే దంపతులు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మూర్తి స్వాతంత్ర్యం సిద్ధించి 70 ఏళ్లు దాటుతున్నా తూరంగి గ్రామ ప్రజలు మంచినీటికి కటకటలాడే వారన్నారు. సూర్యారావు పేట, వాకలపూడి గ్రామాల ప్రజలు మంచినీటి కోసం అందులో పడే వారన్నారు. దీనిని గమనించి సుమారు 100 కోట్ల రూపాయలతో పండూరు, తూరంగి, కరప మండలం వేములవాడ గ్రామాల్లో మంచినీటి - మిగతా 2లో..

జగన్.. మరో యాత్ర

- రాజన్నరాజ్యం కోసం రథసారథిగా మారిన పార్టీ అధ్యక్షుడు
- ప్రజాసంకల్పయాత్రలో భాగస్వాములవుతోన్న రాష్ట్ర ప్రజలు

రామరాజ్యంలో శ్రీరాముని పరిపాలనను చూసిన వారికి రాజన్నరాజ్యం గురించి చెప్పనవసరం లేదు. అంతగొప్పగా ప్రజలకు చేరువగా ఉంటూ వారికి కావాల్సిన అన్ని అవసరాలను తీర్చిన గొప్ప మనిషి దివంగత నేత డాక్టర్.వైఎస్.రాజశేఖర్ రెడ్డి.రాజన్నా అని పలికిన ప్రతీ వారికి తల్లోనాలుకలా ఉంటూ ఒక కుటుంబం ఎదుగుదలకు కావాల్సిన విద్య, వైద్యంతోపాటు మరెన్నో అందించిన ఘనత ఈ దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పని చేసిన గొప్ప మనిషి అలుపెరుగని మహాయోధుడు డాక్టర్. వైఎస్.రాజశేఖర్ రెడ్డికే దక్కుతోంది. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజానాయకుడిగా పేరొందిన మహనీయుడు అందించిన రాజన్న రాజ్యాన్ని ఈ రాష్ట్ర ప్రజలకు అందివ్వాలనే దృఢ సంకల్పంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఎర్పాటు చేశారు వైఎస్ఆర్ తనయుడు వైఎస్.జగన్మోహన్ రెడ్డి.



కోస్తాఎన్‌కౌంటర్, భీమవరం : 2014లో మోసపూరితమైన హామీలతో గద్దెనెక్కిన తెలుగుదేశం పార్టీ ప్రజలను నిట్టనిలువునా మోసం చేస్తోంది. దీన్ని రాష్ట్ర అసెంబ్లీలో లేతవెత్తినా తమ పరిపాలన తిరుగులేదని చెప్పుకొంటున్న నారా చంద్రబాబునాయుడు ఆ కో పార్టీ చేస్తున్న మోసాలను తిప్పికొట్టేందుకు ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న మోసాలను తెలియచెప్పేందుకు ప్రజా సంకల్పయాత్రను ప్రారంభించారు - మిగతా 2లో..

అతిక్రమిస్తే కఠిన చర్యలు : ఎస్సై నాగార్జున



కోస్తా ఎన్ కౌంటర్ అంబాజీపేట : సంక్రాంతిని పురస్కరించుకుని అంబాజీపేట మండలం జగ్గన్నతోటలో ఈ నెల 16వ తేదీన జరిగే ప్రభల తీర్థంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అంబాజీపేట ఎస్సై కెవి నాగార్జున హెచ్చరించారు. అంబాజీపేట కోకోనట్ మర్చంట్ భవనంలో గురువారం మండలంలోని ప్రభల తీర్థం ఉత్సవ కమిటీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రభల తీర్థంలో పేకాట, గుండాటలు నిర్వహిస్తే చర్యలు తప్పవన్నారు. కోడి పందేలు నిర్వహించినా చట్టపరంగా కేసులు నమోదు చేస్తామన్నారు . సంక్రాంతి సందర్భంగా ఎవరైనా సినీ నటుల ఫొటోలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు . తీర్థంలో ఎటువంటి అల్లర్లు జరగకుండా ఉత్సవ కమిటీ సభ్యులు బాధ్యత తీసుకోవాలన్నారు. లేని పక్షంలో వారిపై కూడా చర్యలు తప్పవన్నారు. ఈ సమావేశంలో అయినవిల్లి ఎస్సై జానీ భాషా ట్రైనీ ఎస్సై సురేష్ బాబు హెడ్ కానిస్టేబుల్ బి జయంత్ జడ్పిటిసి సభ్యులు బొంతు పెదబాబు ఎంపిటిసి సభ్యులు ఉందుర్తి ఆనంద బాబు వాసంశెట్టి పల్లంశెట్టి మాజీ సర్పంచులు మట్టపర్తి చంద్ర శేఖర్ కాండ్రేగుల గోపాలకృష్ణ నాయకులు చిన్నం బాల విజయరావు ఉందుర్తి నాగబాబు యర్రంశెట్టి బలరామమూర్తి వాసర్ల చిన్న ఉత్సవ కమిటీ సభ్యులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు .

శాటిలైట్ సిటీలో వైసిపి వైద్య విభాగం ప్రమాణ స్వీకారం



కోస్తా ఎన్‌కౌంటర్, కడియం : రాజమహేంద్రవరం రూరల్ శాటిలైట్ సిటీ నందు శుక్రవారం వైసిపి వైద్య విభాగం ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ ఎం.రవికాంత్, అధ్యక్షులుగా ఎంవివి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా తెల్లమేకల సూర్యకృష్ణలు ప్రమాణ స్వీకారం చేశారు. రాజమహేంద్రవరం రూరల్ కోఆర్డినేటర్ ఆకుల వీర్రాజు, రాజమహేంద్రవరం పార్లమెంట్ అధ్యక్షులు కవురు శ్రీనివాస్‌రావు, సిజీ సి సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి , రాజమహేంద్రవరం పార్లమెంట్ కోఆర్డినేటర్ మార్గాని భారత రామ్, గోదావరి జిల్లాల బూత్ కమిటీ మేనేజర్ బి వి ఆర్ చౌదరి, సత్తిబాబు చౌదరి , అర్బన్ వైద్య విభాగం వి వి కృష్ణారావు, పాల్గొన్నారు. వైద్యవిభాగం కమిటీ సభ్యులతో లంక సత్యనారాయణ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కొత్తగా ఎన్నికైన సభ్యులకి వైసిపి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

డ్రైనేజీ వ్యవస్థపై అధికారులను నిలదీసిన వైసిపి నాయకులు



కోస్తాఎన్‌కౌంటర్, ఆకివీడు : అరోవిడత జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా ఆకివీడు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు కార్యక్రమాన్ని యం.పి.డి.ఒ ప్రభాకరరావు ఆద్వర్యములో నిర్వహించారు. ఆకివీడు లోని డ్రైనేజీ వ్యవస్థపై వైయస్ఆర్ సీపీ నాయకులు అధికారులను నీలదిశారు. అంధెవారితూము, గంగానమ్మ కోడు, ములలంక భొదే డ్రైనేజీ వ్యవస్థ ను ఎప్పిటికి పూర్తి చేస్తారు అని,మరియు శాంతినగర్ డ్రైనేజీ గూర్చి అధికారులతో వాగ్వాదం జరిగింది.పండుగ వెళ్లిన తర్వాత నిరాటంకంగా కొనసాగుతోంది. ఎన్నికల కోడు అమలులో ఉన్న పూర్తి చేస్తాము.అని ఎ.ఈ తెలిపారు. పెన్షన్ లు,ఇళ్ల స్థలాలు వైయస్ఆర్ చేసారు అని తెలుగుదేశం ప్రభుత్వంలో యేమి జరగలేదు అని,మాట్లాడడానికి అవకాశం ఇవ్వడం లేదని వై యస్ఆర్ సీపీ నాయకులు నినాదాలు చేశారు.ఇళ్ళస్థలాలు యెప్పుడు పంచుతారు అని,మౌలిక వసతులు చెయడానికి 10సం సమయం సరిపోలేదు అని విమర్శించారు.సిపియం నాయకులు బైరి అంజనేయులు,కె.తవిటి నాయుడు, డి.కల్యాణి,తదితరులు ప్రజా సమస్యలు చర్చించడానికి ఈ కార్యక్రమం లేదని,అధికారులు అదికార పార్టీ కార్యకర్తలుగా మాట్లాడుతున్నారు అని, మాట్లాడడానికి మాకు అవకాశం ఇవ్వడం లేదని విమర్శించారు.

ముగిసిన జన్మభూమి - మా ఊరు



కోస్తాఎన్‌కౌంటర్, ఆకివీడు : ఆరోవ విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమం ఆకివీడు గ్రామ పంచాయతీ ఆవరణలో జరిగింది.గ్రామంలో జరిగిన అభివృద్ధి, చేయవలసిన కార్యక్రమాల పై అధికారులు వివరణ ఇచ్చారు. ఆకివీడుకి ప్రదాన సమస్యలు మంచినీటి సమస్యలు,డ్రైనేజీ సమస్య,బైపాస్ సమస్య,ఇళ్ల స్థలాల సమస్య పై ఎమ్మెల్యే వి.వి.శివరామరాజు వివరణ ఇచ్చారు.గర్భిణి స్త్రీలకు సీమంతం చేశారు.ఆకివీడు లో డ్రైనేజీ వ్యవస్థ కు 3మురుగుబొధెలను బాగుచేసుకుంధాము అని,అలాగే 220 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి నిధులు మంజురయినవి అని,మురుగు కి రైల్వే అధికారులు కూడా సహకరిస్తున్నారు అని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ యెర్పటు చెసికుంధాము అని అందరు సహకరించాలని కోరారు.బై పాస్ రోడ్ కి ఉన్న అవరోధాలు కూడా తొలిగించి ఫిబ్రవరినెల అఖరకల్లా పూర్తి చేస్తాము అని తెలిపారు. వైయస్ఆర్ సి పి నాయకులు సి.పి.యం నాయకులు ఇళ్ల స్థలాలపై,పెన్షన్లపై అధికారులను నీలదిశారు. ఈ కార్యక్రమంలో మోటుపల్లి వర ప్రసాద్,మన్నె లలితా దేవి,యెన్.రామారావు,బొల్లా వెంకట్రవు, గొంట్లా గణపతి, యం.పి.డి.ఒ ప్రభాకర రావు, తహసిల్దార్ వి.నాగర్జునరెడ్డి, యం.ఈ.ఓ రవీంద్ర, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

జగన్.. మరో యాత్ర





వైఎస్.జగన్మోహన్ రెడ్డి. 3వేల కిలో మీటర్లు పైగానే పాదయాత్రను చేసిన జగన్ ఒక్క సారిగా రాజశేఖర్ రెడ్డి తనయుడుకన్నా ప్రజా నాయకుడిగాం ప్రజల్లో స్థానాన్ని పదిలం చేసుకున్నారు. రాజన్నరాజ్యం కోసం రథసారథిగా మారి ప్రజాసంకల్పయాత్ర చేస్తున్న వైఎస్.జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం మరో యాత్రకు శ్రీకారం చుట్టనున్నారు. రాష్ట్రంలోని 13 జిల్లాల్లో ప్రజాసంకల్పయాత్రతో పాదయాత్రతో ఆ పార్టీకి చరిష్మా కూడా పెరిగింది. రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేజిక్కించుకోవడం ఖాయం అన్న పవనాలు అందరికి అందుతున్నాయి. పైగా బూత్ స్థాయి కమిటీలు ప్రతీ ఇంటినీ వైఎస్ఆర్ కుటుంబంలో చేర్చడంలో సఫలీకృతమయ్యారు. ఇదిలా ఉండగా ప్రజా నాయకుడు వైఎస్.జగన్మోహన్ రెడ్డి నిత్యం ప్రజల్లో ఉంటూ వారి కోసం రాజన్నరాజ్యాన్ని తీసుకువచ్చేందుకు బస్సు యాత్ర కూడా చేపట్టనున్నారు. ప్రతీ నియోజకవర్గంలో ఆయన పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకోనున్నారు. జగన్ తన రాజకీయ ప్రస్థానాన్ని పశ్చిమ గోదావరి జిల్లా నుంచే ప్రారంభించారు. ఎందుకంటే వైఎస్.రాజశేఖర్ రెడ్డి హెలికాఫ్టర్ ప్రమాదంలో మృతి చెందిన సమయంలో రాజన్న ఫలాలను అందుకున్న వారు ఆయన మృతిని జీర్ణించుకోలేకపోయారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగ అనేక మంది వైఎస్ఆర్ లేనిలోటును స్మరించుకుని చనిపోవడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకుని జగన్ తన తండ్రి వైఎస్ఆర్‌ను ఆరాధించిన గోదావరి జిల్లాల నుంచే ఓదార్పు యాత్రను ప్రారంభించాలని సంకల్పించడం జరిగింది. ఈ సందర్బంలోనే రాజకీయాలకు కేంద్ర బిందువుగా ఉన్న భీమవరం నుంచే జగన్ ఓదార్పు యాత్రను ప్రారంభించారు. ప్రతీ కుటుంబాన్ని ఆర్ధికంగ కూడా ఆదుకోవడం జరిగింది. జగన్ నుంచి ఆర్థిక సహాయాన్ని పొందిన వారు తమ ప్రాంతాల్లోని వైఎస్ఆర్ విగ్రహాలను ఎర్పాటుచేసుకుని నిత్యం ఆయన్ని స్మరించుకుంటున్నారు. ఒదార్పు యాత్ర తర్వాత జగన్ రాష్ట్ర ప్రజల కోసం ప్రారంభించిన ప్రజా సంకల్పయాత్రను గోదావరి జిల్లాల ప్రజల ఆదరించారు.జగన్ కృష్ణా జిల్లా నుంచి పశ్చిమ గోదావరి జిల్లాలోకి అడుగిడిన సమయంలో ఆ వారధుల పై జగన్‌తో మమేకమవుతూ ఎంత మంది పాదయాత్రలో భాగస్వాములయ్యారో మనమే చూశాం. అంతేకాకుండ జగన్ అంటే గోదావరి జిల్లావాసులకు ఎంతో ప్రేమ. నాడు వైఎస్ఆర్‌ను ఆధరించినట్లుగానే నేడు జగన్‌ను ఆదరిస్తున్నారు. రానున్న ఎన్నికల్లో ఈ రెండు జిల్లాల్లోను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్వీప్ చేస్తుందన్న ప్రచారం కూడా జోరుగా సాగుతోంది. ఇందుకు మరో కారణం కూడా ఉంది. ఈ జిల్లాలకు చెందిన టీడీపీ ఎమ్మెల్యేలు అవినీతికి పాల్పడుతున్నారని, ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని కూడా చెప్పవచ్చు. ఇదిలా ఉండగా గోదావరి జిల్లాల రాజకీయం ఈ రాష్ట్ర నాయకత్వాన్ని మార్చనుందని చెప్పవచ్చు. ఇంకా చెప్పాలంటే ఈ భారతదేశంలో ప్రజల కోసం తండ్రి ఆశయ సాధన కోసం..రాజన్నరాజ్యం తీసుకువచ్చేందుకు రథసారధిగా మారిన ఎకైక పార్టీ అధ్యక్షులు వైఎస్.జగన్మోహన్‌రెడ్డి అని చెప్పకతప్పదు. ప్రజలతో మమేకమవుతూ నేనున్నా నంటూ భరోసా ఇస్తున్న జగన్.. బుల్లెట్ల దూసుకుపోతున్న జ'గన్' అని కొనియాడుతున్నారు.

అనపర్తిలో జన్మభూమి - మా ఊరు





కోస్తాఎన్‌కౌంటర్, రాయవరం : అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తూ ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వమని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. యీ రోజు అనపర్తి నియోజికవర్గ కేంద్రప్రాంతమైన అనపర్తి గ్రామములో గర్ల్స్ హైస్కూల్ ఆవరణములో జన్మభూమి – మా ఊరు కార్యక్రమములో పాల్గొన్న ఆయన చంద్రన్న సంక్రాంతి కానుకులను, గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారంగా చంద్రన్న బాల సంజీవని లను మరియు చంద్రన్న పసుపు కుంకుమ కానుకగా గ్రామైక్యాసంఘాల వారికి 4 కోట్ల 96 లక్షల రూపాయలు చెక్కులను, ఒంటరి మహిళ పించన్లును, దివ్యంగుల విధ్యార్థులకు కిట్లును, రైతులకు పట్టాదారు పాసుబుక్కులను అందజేశారు. గ్రౌండ్‌లో సంక్రాంతి సంబరాలను ప్రారంభించి బోగి మంటలను వేలిగించారు. యీ సందర్భముగా ఏర్పాటు చేసిన రంగోలి పోటీలను తిలకించి విజేతలకు బహుమతులు అందజేశారు. యీ సందర్భముగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అభివృద్దే ప్రధానంగా మా ప్రభుత్వం పనిచేస్తుందని, మహిళలు ఆర్ధికంగా ఎదగాలని, సమాజంలో అభివృద్ధిలో మహిళలు కూడా భాగస్వాములను చేసిన ఘనత చంద్రబాబుదే అని మహిళలు ఆర్ధికంగా ఎదిగినప్పుడే యీ సమాజం కూడా ఆర్ధికంగా పటిష్టంగా వుంటుందన్న ఉద్యేశ్యంతో చంద్రబాబు నాయుడు గారు మహిళాసంఘాలను ఏర్పాటు చేయడం జరిగింది తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి అన్యాయం చేసినప్పటికి ఆర్ధిక వనరులు సరిగా లేనప్పటికి అనుభవం వున్న మా నాయకుడు చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెలుతున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తిరిగి తెలుగుదేశం ప్రభుత్వన్ని అధికారములోనికి తీసుకురావలని పిలుపు నిచ్చారు. గ్రామములోని 20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన చెత్త నుండి సంపద కేంద్రన్ని కూడా ఎమ్మెల్యే ప్రారంభించారు. యీ కార్యక్రమమునకు అన్నవరం దేవస్థానం పాలక మండలి సభ్యులు సత్తి దేవదానరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కర్రి వెంకటరామారెడ్డి, మాజీ ఎయమ్‌సి చైర్మెన్ సిరసపల్లి నాగేశ్వరరావు, ప్రభుత్వ హస్పటల్ చైర్మెన్ శ్రీనువాసరెడ్డి (దత్తుడు శ్రీను), డిసి చెర్మెన్ వెంకటరామారెడ్డి, ఎంపిటిసిలు, అధికారులు, గ్రామశాఖ నాయకులు, యితర నాయకులు, మహిళ సంఘ సభ్యులు, సాధికారమిత్ర సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

జగన్ ప్రభుత్వం రాకతో ప్రజా సమస్యల పరిష్కారం



కోస్తాఎన్‌కౌంటర్, రాయవరం : ఈ రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం రాకతోనే ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఆరంభమవుతుందని అనపర్తి నియోజకవర్గం వై ఎస్ ఆర్ సి పి కోఆర్డినేటర్ డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. నేడు అనపర్తి గ్రామంలో ఇందిరా నగర్ మార్కండేయ పురం తదితర ప్రాంతాలలో రావాలి జగన్ కావాలి జగన్ కార్యక్రమం నిర్వహించారు గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పాల్గొని,జగన్ అధికారంలోకి వస్తే ప్రవేశపెట్టబోయే నవరత్న పథకాలతో ముద్రించబడిన కరపత్రములు ఇంటి ఇంటికి పంపిణీ చేసి వచ్చే ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ కు మద్దతు తెలపాలని ప్రజలను అభ్యర్థించారు ఈ సందర్భంగా గ్రామములో పారిశుద్ధ్య నిర్వహణ లేదని ,ప్రజా సమస్యలను పట్టించుకునే వారే కరువయ్యారని , వేలి ముద్రల పడక పింఛన్ రేషన్ ఆగిపోతున్నాయని ప్రజల వాపోయారు. ఈ కార్యక్రమం సందర్భంగా డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఇప్పుడు జరుగుతున్న తెలుగుదేశం ప్రభుత్వ పరిపాలనలో ప్రజా సమస్యల పరిష్కారం కంటే నాయకులు వారి వ్యక్తిగత ఆస్తులు పెంచుకోవడానికి శ్రద్ధ చూపుతున్నారని దోచుకోండిదాచుకోండి అనే తరహా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దగ్గర నుండి జన్మభూమి కమిటీ సభ్యుల వరకు ఇదే పంథా అవలంబిస్తున్నారని మరల ఈ రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం వస్తేనే సమస్యలు పరిష్కారమవుతాయని సూర్యనారాయణ రెడ్డి అన్నారు రావాలి జగన్ కావాలి జగన్ కార్యక్రమం నిర్వహించిన ప్రాంతాలలోడాక్టర్ సూర్య నారాయణ రెడ్డి కి మహిళలు పువ్వులు చల్లుతూ మంగళ హారతులు ఇస్తూఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ మల్లిడి ఆదినారాయణ రెడ్డి గ్రామ కమిటీ కన్వీనర్ నల్లమిల్లి మురళీ మోహన బాలకృష్ణారెడ్డి జిల్లా పార్టీ కార్యదర్శి చిర్ల వీరరాఘవ రెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు వంటిమి సూర్య ప్రకాష్ పార్టీ నాయకులు సత్తి రామకృష్ణారెడ్డి కోనాల శ్రీనివాసరెడ్డి ,పడాల శ్రీనివాసరెడ్డి , రంగారావు, ఏసుదాస్, సబ్బెళ్ళ సుధాకర్ రెడ్డి కొండేటి భీమేష్ మల్లిడి నితిన్ రెడ్డి పాతూరి దేవిద్రాజు మండ రామారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదవాడికి సంక్షేమాలు అందించే వేదికే.. జన్మభూమి..



కోస్తా ఎన్ కౌంటర్, సర్పవరం : సంక్రాంతి పండుగ ముందేగానే వచ్చిందా.... అన్న చందంగా జన్మభూమి మా ఊరు ఆఖరి రోజు రమణ పేట గ్రామంలో స్పందన ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమాలు అందరిని మైమరపించాయి. కార్యక్రమంలో చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రతి ఒక్కటి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చెపుతూ కొనసాగాయి. మండల స్థాయిలో అన్ని గ్రామాలు ఏకమై రమణయ్య పేట లో మెగా జన్మభూమి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దీంతో ఆ ప్రాంగణమంతా టిడిపి అభిమానులు, ప్రభుత్వ పథకాలు పొందిన లబ్ధిదారులు, పొందేందుకు వచ్చిన వారితో కళకళలాడింది. ఈ కార్యక్రమంలో రూరల్ శాసనసభ్యులు పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ముందుగా రైతులకు రైతురథంలు ,న్యూట్రీ గార్డెన్స్ ,మొదలకు స్టాల్స్ ను సందర్శించినారు.అనంతరం నోడల్ అధికారిని బిసి కార్పొరేషన్ ఈ డి జ్యోతి రూరల్ ఎమ్ డి ఓ సుభాషిని అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏపీ హయాంలో చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. రాష్ట్రం రెండుగా విడిపోయి నష్టాల్లో ఉన్న ప్రజలకు ఏమాత్రం కష్టం కలగకుండా వారి సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేయడం జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో పనిచేసే తెలుగుదేశం ప్రభుత్వానికి మరోసారి పట్టం కట్టాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర అభివృద్ధి కోరుకునే ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ రావాలని కోరుకోవాలి అన్నారు.10రోజుల పాటు జరిగిన జన్మభూమి కార్యక్రమం ఎంతో విజయవంతంగా జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన నాయకులకు, అధికారులకు అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో సంపర మార్కెట్ కమిటీ చైర్మన్ కర్రీ వెంకట రాజు, జెడ్ పి టి సి కాకరపల్లి సత్యవతి చలపతి, కో ఆప్షన్ సభ్యులు మట్ట ప్రకాష్ గౌడ్, మండల టిడిపి అధ్యక్షులు రాందేవ్ సీతయ్య దొర, 50 వ వార్డు కార్పొరేటర్ పలివెల త్రిమూర్తులు, బెజవాడ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

టిడిపి, వైసిపి వర్గీయుల మధ్య ఘర్షణ

రహదారిపై అనుచరులతో సహ వచ్చారు. ఎమ్మెల్యేను చూసిన సారథి వర్గీయులు నినాదాలు చేయడంతో ఎమ్మెల్యే తన వాహన సమూదాయాన్ని ఆపి ప్రశ్నించడంతో మరోమారు ఘర్షణ వాతావరణం నెలకొంది. అప్పటికే రెండు వర్గాల అనుచరులు ఎదురెదురుగా రహదారిపై ఉన్న రాళ్లు ఒకరిపై ఒకరు విసురు కున్నారు. ఈ నేపథ్యంలో తోపులాటలు కూడా చోటుచేసు కున్నాయి. రెండు వర్గాల వారిని వారించి పోలీసులు పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. వారిని అక్కడ నుంచి పంపించేశారు.

గ్రామీణ ప్రజల దాహార్తి తీర్చిన ఘనత టిడిపిదే

కోసం చెరువులు తవ్వించడం జరిగిందన్నారు. వాటిలోకి గోదావరి తరలించి కాకినాడ రూరల్ గ్రామాల వదలకు దాహార్తిని తీర్చడం జరిగిందన్నారు. కోరంగి వాసులు నారా లోకేష్, పిల్లి అనంతలక్ష్మి ఎప్పటికీ గుర్తు పెట్టుకోవాలన్నారు. ఇంటింటికి కులాయి ఇవ్వడం జరుగుతుందన్నారు. వాటర్ ట్యాంకులు ప్రారంభించిన నాలుగు రోజుల వరకు నీటిని ఎవరు వాడ వద్దన్నారు. నాలుగు రోజుల అనంతరం నీరుశుద్ధి అయి వస్తుందని అప్పుడు ప్రతి ఒక్కరు ఆ నీటిని వాడుకోవచ్చు అన్నారు. రూరల్ పరిధిలో 40 కోట్ల రూపాయలతో 21 ఓవర్ హెడ్ ఛాంక్యు నిర్మించడం జరుగుతుందన్నారు. ఇకపై ఈ గ్రామంలోని మంచి నీటి కొరత సత్యనారాయణ మూర్తి హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు నీరుకోసం ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నారో... అలాంటి గ్రామాలు స్వచ్ఛమైన త్రాగునీరుతో కళకలలాడుతూ వున్నాయన్నారు. కార్యక్రమంలో సంపర మార్కెట్ కమిటీ చైర్మన్ కర్రి వెంకట రాజు, జడ్పిటిసి కాకరపల్లి సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

చదువుల కార్ఖానాలో సమిధలు

కళాశాలలోని తరగతి గదిలోనికి అనుమతించక పోవడంతో ఆ అమ్మాయి తన బందువుల అబ్బాయికి ఫోన్ చేసి తిరిగి వెనక్కి వెళ్లే క్రమంలో ధవళేశ్వరం వద్ద రోడ్డు ప్రమాదంలో దారుణంగా మృత్యువాత పడ్డారు. కళాశాల వర్గాలు ఆ విద్యార్థినిని కళాశాలలోనే చదువుకోవడానికి అనుమతి ఇచ్చి ఉంటే ఈ ఘోరం జరిగేది కాదు. ఈ ఒక్క కళాశాలే కాదు.. చాలా కార్పోరేట్ కళాశాలల్లో విద్యార్థులను అలస్యంగా వచ్చారనో.. ఇతర కారణాలతోనో ఇబ్బందులకు గురిచేస్తున్నారు. జరిమానాల పేరుతో వేధించేవారు ఉన్నారు. కార్పోరేట్ కళాశాలల్లో చదివే విద్యార్థులు .. చదువు విషయంలో ఎలా ఉన్నా మానసికంగా బలహీనంగా తయారవుతున్నారు. చిన్నచిన్న విషయాలకే ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగులుస్తున్నారు. విద్యార్థులను సంస్కరించే విధానాలకు కార్పోరేట్ కళాశాలలు ప్రాధాన్యత ఇవ్వడం లేదు. మార్కులు, ర్యాంకులు, ఉద్యోగాలు సాధించే మరయంత్రాలుగా తయారు చేస్తున్నారు. ఇటువంటి విధానాలతోనే విద్యార్థులు దారితప్పి .. బంగారు భవిష్యత్తును చిన్న వయస్సులోనే చిదిమేసుకుంటున్నారు. తల్లి దండ్రులు, కార్పోరేట్ విద్యాసంస్థలు ఇప్పటికైనా కళ్లు తెరవాలి.

14 నుండి శ్రీగనికమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవాలు



కోస్తాఎన్‌కౌంటర్, అమలాపురం : అమలాపురం వంటెద్దు వారి వీధిలో వేంచేసియున్న శ్రీ గణపతి మరియు శ్రీ గనికమ్మ అమ్మవారి ప్రభల తీర్థ మహోత్సవములు ఈ నెల 14వ తేదీ నుండి 16వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు శ్రీ గనికమ్మ అమ్మవారి సేవా సంఘం అధ్యక్షులు ముచ్చర్ల వెంకట స్వామినాయుడు తెలిపారు. 14వ తేదీన శ్రీగణపతి స్వామి వారికి అభిషేకములు, శ్రీగనికమ్మ అమ్మవారికి కుంకుమ పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 15వ తేదీన బ్రహ్మాండమైన ప్రభలతీర్థం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 16వ తేదీన అన్నసమారాధన జరుగునని కావున భక్తులెల్లరూ అమ్మవారిని దర్శించి తరించాలని ప్రార్థించారు.



కళ్యాణ్ నగర్ అగ్నిప్రమాద బాధితులకు
తక్షణమే పక్కా ఇళ్ళు నిర్మించాలి
- జనసేన నాయకులు కందుల దుర్గేష్

కోస్తా ఎన్‌కౌంటర్, రాజమహేంద్రవరం రూరల్ : కొంతమూరు పంచాయతీ కళ్యాణ్ నగర్‌లో రెండు పర్యాయాలు అగ్నిప్రమాదానికి గురైన ముస్లిం మైనారిటీలా గృహ నిర్మాణం కార్యక్రమాలు చేపట్టాలని అలాగే వారికి రేషన్ డిపో కల్పించాలని ఏ.ఓ కి రాజమహేంద్రవరం శాసనమండలి మాజీ సభ్యులు జనసేన పార్టీ నాయకులు కందుల దుర్గేష్ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా దుర్గేష్ మాట్లాడుతూ వెంటనే బాధితులకు ప్రభుత్వం పక్కా గృహాలు కట్టించి బాధితులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం.పి.పి చెరుకూరి రామారావు, కడియపులంక మాజీ సర్పంచ్ పుల్లా రామారావు, గట్టి నర్సయ్య, అల్లాడ రమణ, పటంశెట్టి రవి, యామన నారాయణ గౌడ్, ఎస్ కె సలీం, ఎమ్ డి సలీం పేట రామకృష్ణ, పల్లి చిన్నా, తదితరులు పాల్గొన్నారు.

సుస్థిర పాలన టీడీపీతోనే సాధ్యం : ఎమ్మెల్యే వేగుళ్ల



కోస్తా ఎన్‌కౌంటర్, కపిలేశ్వరపురం : రాష్ట్రంలో సుస్థిర పాలన తెలుగుదేశంతోనే సాధ్యమని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో అఖరి రోజు శుక్రవారం వేదర్లంక, అద్దంకి వారి లంక గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జోగేశ్వరరావు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు సంక్షేమం కోరకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. .నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో సిసి రోడ్లు, మురుగు కాల్వలు తో పాటు మౌలిక వసతులు కల్పించా మన్నారు. అనంతరం కొత్తగా మంజూరైన పింఛన్లు పలువురికి ఎమ్మెల్యే వేగుళ్ల పంపిణీ చేశారు. .కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అర్ సత్యవతి ,టిడిపి నాయకులు వెంకటేశ్వర రావు, మండల ప్రత్యేక అధికారి కె.వి.వి.సత్యనారాయణ, ఎంపీడీవో అబ్రహం లింకన్ ,తాసిల్దార్ సత్య నారాయణ, ఏవో పి సురేష్, వివిధ శాఖల అధికారులు, రెవెన్యూ సిబ్బంది పంచాయతీ కార్యదర్శి నరసింహారావు తో పాటు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన



కోస్తా ఎన్ కౌంటర్, ఏలేశ్వరం : సీపీఐ (యం ఎల్) లిబరేషన్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముట్టడించి నిరసన తెలిపారు. స్థానిక బాలాజీ చౌక్ సెంటర్ నుండి నిరసనగా లిబరేషన్ నాయకులు కొనిరెడ్డి గణేష్ అధ్యక్షతన ర్యాలీగా మండల తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలు చేపట్టారు. మండలంలోని జె.అన్నవరం రెవెన్యూ పరిధిలో తప్పుడు రిజిస్ట్రేషన్ తో వలస భూమి ఫణి సత్యం ప్రియ , జగన్ మోహన్ రావు జగన్నదరావు లు అక్రమంలో ప్రభుత్వ గయ్యాలి భూమి సర్వే నెం. 256,246 లలో 9 ఎకరాలు నేటికి కూడా భూస్వాములు అక్రమంలో ఉన్నదని అనేక సార్లు జిల్లా మండల అధికారులకు తెలియపర్చినా వారు పట్టించుకోలేదని ఇప్పటికన్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోవాలని తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం మండల తహశీల్దార్ రవీంద్రకు వారు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ నాయకులు మసకపల్లి ధనబాబు, మసిరెపు రాజారావు, పినపర్తి వెంకటేశ్వర్లు, పల్లి కొండదవమ్, రాజారావు, బలుపు రమణ, సుభద్ర, ఎద్దు బుజ్జమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మేధోసంపత్తి హక్కులపై అవగాహనా సదస్సు



కోస్తాఎన్‌కౌంటర్, గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య క్యాంపస్‌లో గల ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల కు చెందిన ఇనిస్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ మరియు కేంద్ర మానవ వనరుల శాఖ ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో మేధోసంపత్తి హక్కుల పై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ప్రొఫెసర్ డా.పి.ఎస్.రంజిత్ పాల్గొని పలు సూచనలు సలహాలను అందించారు. మేధోసంపత్తి దానికి సంబంధించిన హక్కును (పేటెంట్) గురించి వివరించారు.మనం మన మేధస్సు తో ఒక నూతన ఆవిష్కరణ కావించి దానిపై సర్వహక్కులు మనకే కలిగి ఉండే విధంగా పొందే విధానాన్ని పేటెంట్ హక్కు అంటారు. నేడు భారతదేశం ఆర్థిక వ్యవస్థ కు మూలాధారంగా నూతన ఉత్పత్తులు వాటి వినియోగాలు పై ఆధారపడి ఉన్నదని,కావున నూతన టెక్నాలజీని అందిపుచ్చుకొని నూతన పరిశోధనలు కావించి నూతన ఆవిష్కరణలు చేయవలసిన ఆవశ్యకత గురించి మరియు వాటిపై హక్కులను పొందు విధానము గురించి డా. ఎస్.రంజిత్ వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆదిరెడ్డి రమేష్, వివిధ శాఖల విభాగాధిపతులు ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పొలమూరులో రావాలి జగన్ - కావాలి జగన్



కోస్తా ఎన్‌కౌంటర్, రాయవరం : ఈ రాష్ట్రంలో జగన్మోహనరెడ్డి సారధ్యలో వైసిపి అధికారములోనికి రావడంతోనే రాష్ట్రం అభివృద్ధి మరియు సంక్షేమం సాధ్యమని అనపర్తి నియోజికవర్గంలోని పార్టీ కన్వీనర్ డా॥సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. యీ రోజు అనపర్తి వైసిపి కన్వీనర్ డా॥సత్తి సూర్యనారాయణరెడ్డి తన స్వగ్రామమైన పొలమూరు గ్రామములో రావాలి జగన్ కావాలి జగన్ కార్యక్రమములో పాల్గొన్నారు. గ్రామస్తులు సూర్యనారాయణరెడ్డికి అడుగుడున మంగళ హారతులు యిస్తూ ఘనస్వాగతం పలికారు. డా॥సూర్యనారాయణరెడ్డి గ్రామములో యింటియింటికి తిరిగి ప్రజల యొక్క సమస్యలను అడిగితెలుసుకుంటూ మీ అందలి దివేనలతో మన ప్రభుత్వం అధికారములోనికి రాగానే గ్రామములో వున్న సమస్యలను పరిష్కారిస్తామని అంతేకాక వైసిపి అధికారములోనికి వస్తే చేపట్టబోవు విషయమై ముద్రించిన కరపత్రములను అందిస్తూ జగన్ అధికారములోకి వస్తే చేయబోవు అభివృద్ధి పథకాలు, నవరత్న సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించి వైసిపికి మీ ఆశీస్సులు అందిచాలని కోరారు. యీ సందర్భముగా డా॥ సత్తి సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ అసత్య మాటలు చెప్పి ప్రజలను నమ్మించి ప్రస్తుతం అధికారములో వున్న ముఖ్యమంత్రి పాలన చాల అవినీతిమయంగా వుందని ప్రజాసమస్యల పరిష్కారంలో విఫలమైనందని, ప్రజా సమస్యలు పరిష్కారించకుండా అక్రమసంపాదన ఎలా కూడబెట్టుకోలన్న ఆలోచనాలలో తెలుగుదేశం పార్టీ నాయకులు వున్నరని, ప్రజలకు అందవలసిన సంక్షేమ పథకాలు అమలులో కూడా మామూళ్ళు దండుకుంటూన్నారని ఇటువంటి పాలకులను, ప్రభుత్వాన్ని ప్రజలు క్షమించరని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో మీ అందరి సహకారంతో మన ప్రభుత్వం అధికారములోనికి వస్తుందని అప్పుడు జగన్ సారధ్యలో ప్రతి పేదవాడికి సంక్షేమపథకాలు అందుతాయని తెలిపారు. యీ కార్యక్రమమునకు జిల్లా పార్టీ అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, పూర్వపు జెడ్‌పిటిసి ప్రతిపక్షనాయకులు సత్తి రామారెడ్డి, పూర్వపు సర్పంచ్‌లు మేడపాటి గంగిరెడ్డి, గుడాల రామ్‌కుమార్, సొసైటి డైరెక్టర్ సత్తి అమ్మిరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ సత్తి సూరారెడ్డి, పార్టీ నాయకులు సత్తి వెంకటరెడ్డి, సత్తి భాస్కరరెడ్డి, తాడి వెంకటరెడ్డి, పంతులు కృష్ణ, తాడి ఆదిరెడ్డి (అగార్కర్), తాడి శేఖరరెడ్డి (సచిన్), ద్వారంపూడి సుధాకర్‌రెడ్డి, సత్తి నాగిరెడ్డి, సత్తి బుల్లిరెడ్డి మరియు పార్టీ నాయకులు, డాక్టరు గారి అభిమానులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు తరగతులు ప్రారంభం



కోస్తా ఎన్ కౌంటర్, జగ్గంపేట : జగ్గంపేట ప్రభుత్వ కళాశాలో ప్రిన్సిపాల్ జెవివిడి శ్యామలాదేవి ఆధ్వర్యంలో విద్యార్థి, విద్యార్థులకు తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తొలుత వేదపండితులు సరస్వతి దేవికి పూజలు నిర్వహించి విద్యార్థులకు క్లాసులు ప్రారంభించారు. అనంతరం కళాశాల మీటింగ్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ జిల్లాస్థాయి కళాశాలను జగ్గంపేట నడిబొడ్డులో నిర్మించుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో ఆయన చేతుల మీదుగానే శంకుస్థాపన చేసి ప్రారంభించడం మన అందరి అదృష్టం అన్నారు. నేటి నుంచి ఈ కళాశాల ద్వారా చదువులను అభ్యసించే మీరంతా మంచి విద్యాబుద్ధులు నేర్చుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించి. జగ్గంపేట మోడల్ డిగ్రీ కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చి, మీరు ఉన్నత స్థాయి ఉద్యోగాల్లోకి వెళ్లడం ద్వారా చదువుకున్న కళాశాల యొక్క ఖ్యాతిని అత్యధిక స్థాయికి పెంపొందించే విధంగా కృషి చేయాలన్నారు. అనంతరం జగ్గంపేట కు మోడల్ డిగ్రీ కళాశాలను తీసుకువచ్చిన అందుకుగాను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ గారికి విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయుల బృందం పూల మాలలు, శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట వైస్ ఎంపీపీ మారిశెట్టి భద్రం, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ వి ఎస్ అప్పలరాజు, కొత్త కొండ బాబు, చెలికాని హరి గోపాల్, మండపాక అప్పన్న దొర, కళాశాల అధ్యాపకులు వి వెంకటాచార్యులు, ఎస్.కె మదీనా, జాడ రాజేశ్వరరావు, కె జనార్ధన రావు, శ్రీనివాస్, పద్మ శేఖర్, డి.రాజేశ్వరరావు, శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సోమసుందర రెడ్డి జయంతి





కోస్తాఎన్ కౌంటర్, రావులపాలెం : దివంగత నేత మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిర్ల సోమసుందరరెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. గురువారం స్థానిక కొత్తపేట నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెసు పార్టీ కార్యాలయంలో రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెసుపార్టీ ప్రధాన కార్యదర్శి కర్రి నాగిరెడ్డి, ఎమ్ పిపి కోట చెల్లయ్య ,మండల పార్టీ అధ్యక్షులు దొమ్మేటి అర్జునరావు ,అభిమానులు ఆధ్వర్యంలో చిర్ల పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక పోలీసు స్టేషన్ ప్రాంగణంలో నెలకొని ఉన్న చిర్ల సోమసుందర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ కార్యాలయంలో కేక్ ను కట్ చేసి అందరికీ పంచారు. ఈసందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ నియోజకవర్గంలో తనకంటూ చెరగని ముద్ర వేసుకొన్న నాయకులు చిర్ల సోమసుందరరెడ్డి అని ఆయన సేవలు నిరుపమానమని గుర్తు చేసారు. అలాగే రావులపాలెం చిన వంతెన వద్ద జిల్లా రైతు విభాగం అధ్యక్షులు గొలుగూరి మునిరెడ్డి ఆధ్వర్యంలో చిర్ల విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈకార్యక్రమంలో మునిరెడ్డి నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కర్రి నాగిరెడ్డి ఆయన పేరున పేదలకు అన్నదానం చేశారు. అలాగే గోపాలపురం లో చిర్ల రాము, గుడిమెట్ల శారద,ఓదూరి దానయ్య, వెదిరేశ్వరంలో రుద్రరాజు రమేష్ రాజు, కాశి నాగేశ్వరరావు, కొమరాజులంకలో కర్రి క్రృష్ణారెడ్డి, దిట్ల వీర్రాజు, ఊబలంకలో నల్లిమిల్లి దొరారెడ్డి,మేడపాటి చంద్రసుబ్బారెడ్డి, సత్తి త్రినాధరెడ్డి, నడింపల్లి సుబ్బరాజు,నల్లిమెల్లి సత్తిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బొక్కా వెంకటలక్ష్మి, కముజు సత్యనారాయణ,బొక్కా ప్రసాద్, ఎమ్ పిటిసి కొండేపూడి రామక ృష్ణ, కప్పల నాగేశ్వరరావు, గన్నవరపు వెంకటరావు, మల్లిడి రామిరెడ్డి, కోనాల రాజు,పులపర్తి రామారావు, బాలరాజు, దొమ్మేటి ప్రకాశరావు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి వ్యాఖ్యలు వాస్తవం కాదు..

- పంచాయితీ అభివృద్ధి పనులు చేపట్టకుండా అడ్డుకున్నది ఎమ్మెల్యేనే..
- గ్రామ అభివృద్ధిలో మా వంతు పాత్ర కూడా ఉంది...
- రామవరం మాజీ సర్పంచ్ గొలుగూరి భూలక్ష్మి, ఎంపీటీసీలు సత్తి వెంకాయమ్మ గిరడా గంగాభవానీలు



కోస్తాఎన్‌కౌంటర్, రాయవరం : అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి రామవరం జన్మభూమి సభలో మాట్లాడుతూ పంచాయతీ పాలకమండలి అభివృద్ధి పనులకు సహకరించ లేదని చేసిన వ్యాఖ్యలలో వాస్తవం లేదని, రామవరం మాజీ సర్పంచ్ శ్రీమతి గొలుగూరి భూలక్ష్మి అన్నారు ఈరోజు ఆమె రామవరం లో గ్రామ ఎంపీటీసీ లు సత్తి వెంకాయమ్మ గిరడా గంగాభవాని తో కలిసి విలేకరులతో మాట్లాడుతూ 2013లో జరిగిన పంచాయతీ ఎన్నికలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి సానుభూతిపరులైన నేను సర్పంచిగా గెలిచినా 2014లో ఎమ్మెల్యేగా గెలిచిన నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పార్టీ వివక్షతతో అధికారులు తన పాలకమండలికి సహకరించకుండా ఎమ్మెల్యే ఒత్తిడి చేసి గ్రామ అభివృద్ధిని అడ్డుకున్నారని, ఈ విషయంపై గతంలో సర్పంచిగా నా కుటుంబ సభ్యులు సత్య ప్రమాణానికి సిద్ధం అని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి కూడా తన కుటుంబ సభ్యులతో సత్య ప్రమాణానికి సిద్ధం కావాలని పత్రికా ముఖంగా బహిరంగ సవాల్ చేస్తే దానిపై ఎమ్మెల్యే స్పందించకుండా ఇప్పుడు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరి కాదని ఆనాడు తన పాలకమండలి పనులు చేపట్టకుండా చేసి పంచాయితీలో ఉన్న నిల్వతో, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో గ్రామ పంచాయితీ లకు ప్రత్యేక అధికారులు వ్యవస్థ వచ్చాక అధికారులు ఎమ్మెల్యే కలిసి ఇప్పుడు పనులు చేస్తున్నారని అది వీరి గొప్పగా చెప్పుకుంటున్నారని, గ్రామంలో అభివ ృద్ధి పనులు జరుగుతూ ఉంటే విజిలెన్స్ కు కంప్లైంట్ చేస్తున్నారని ఎమ్మెల్యే వ్యాఖ్యానించడం ఎమ్మెల్యే రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని, గ్రామంలో జరుగుతున్న పనుల్లో నాణ్యత లేకుండా నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న అధికార పార్టీ నాయకులు, శాసనసభ్యులు చోద్యం చూస్తుంటే నాణ్యత లోపంతో నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న పనులపై గ్రామ మాజీ ఉపసర్పంచ్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి ఫిర్యాదు చేస్తే తప్పేమిటని, నిబంధనల ప్రకారం గ్రామపంచాయతీ పరిధిలో పనులు చేపట్టాల్సిన బాధ్యత సర్పంచ్‌కిఉందని, అయితే ఇప్పుడు సర్పంచుల పదవీ కాలం పూర్తయి ప్రత్యేక అధికారుల పాలన వచ్చిందని, ఇప్పుడు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో కానీ పంచాయతీ నిధులతో కానీ పనులు చేపడితే ప్రత్యేక అధికారి పనులు చేపట్టాలని నిబంధనలు చెబుతున్నా ఎక్కడో వేరే గ్రామం తెలుగుదేశం పార్టీకి సానుభూతిపరులైన మాజీ సర్పంచిని తీసుకుని వచ్చి రామవరం లో పనులు చేయించామనిఎమ్మెల్యే జన్మభూమి సభ సాక్షిగా బహిరంగం గానే చెప్పారని,అంటే అధికార పార్టీ నాయకులు ఎమ్మెల్యేలు నిబంధనలు ఉల్లంఘిస్తే అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుంటే ఫిర్యాదు చేయడంలో తప్పేమిటని ఆమె అన్నారు. ఎంపీటీసీలు సత్తి వెంకాయమ్మ గిరడాగంగాభవాని మాట్లాడుతూ గ్రామ అభివ ృద్ధి అంతా తన తండ్రి తన హయాంలోనే జరిగిందని ఎమ్మెల్యే రామక ృష్ణారెడ్డి డప్పుకొట్టుకోవడం సరికాదని గ్రామ అభివ ృద్ధిలో నాటి కాంగ్రెస్ నేటి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల మైన మా పాత్ర కూడా ఉందని, గ్రామంలో ఎస్ సి ఏరియాలో , మరియు ఎస్సి బిసి కాలనీలో తమ పరిపాలన కాలంలో కమ్యూనిటీ హాల్స్ నిర్మించామని అనేక సిమెంట్ రోడ్లు వేయించామని అప్పటి కాంగ్రెస్ శాసనసభ్యుడు తేతలి రామారెడ్డి హయాంలో రామవరం గ్రామం లో పశువుల ఆసుపత్రి, ఎమ్మెల్యే నల్లమిల్లి శేషారెడ్డి హయాంలో రామవరం మెయిన్ రోడ్డు సిమెంట్ రోడ్డు గా వేయడం జరిగిందని, ఇవి అన్ని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మరిచిపోయి గురువింద గింజ సామెత లు చెబుతున్నారని ఎమ్మెల్యే తండ్రి నల్లమిల్లి మూలారెడ్డి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి ఎమ్మెల్యేలుగా ఎన్నికైన రామవరం గ్రామానికి చేసినదానికన్నా, ఇతరుల పరిపాలనలో చేసింది ఎక్కువని, ఇకనైనా ఎమ్మెల్యే రామక ృష్ణారెడ్డి అసత్యపు ప్రసంగాలు మానాలని వీరు అన్నారు.

మంత్రి నారా లోకేష్ ఘన స్వాగతం



కోస్తాఎన్‌కౌంటర్, రాజమహేంద్రవరం సిటీ : జిల్లాలో జరిగే వివిధ అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసేందుకు జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర ఐటి, పంచాయతీ రాజ్ మంత్రి నారా లోకేష్ స్వాగతం లభించింది. ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ఆదిరెడ్డి వాసు మధురపూడి విమానాశ్రయానికి చేరుకొని మంత్రి లోకేష్ ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, యువ నాయకులు ఆదిరెడ్డి వాసు వెంట వెళ్లిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు జై లోకేష్, జై ఆదిరెడ్డి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ సుబ్రహ్మణ్యం, పెందుర్తి వెంకటేష్,తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు నామన రాంబాబు,జిల్లా జడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్,ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, మేయర్ పంతం రజనీ శేష సాయి, చైతన్యరాజు తదితరులు పాల్గొన్నారు.

పెదబ్రహ్మదేవంలో భక్తి శ్రద్ధలతో గోపూజ మహోత్సవం



కోస్తాఎన్‌కౌంటర్, గండేపల్లి : సామర్లకోట మండలం పెదబ్రహ్మదేవం గ్రామంలో గల శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థానం నందు తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ తూర్పుగోదావరి శాఖ వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం గోపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. అత్యంత భక్తి శ్రద్ధలతో శాస్త్రోక్తంగా వేదమంత్రాల నడుమ ఆలయ ధర్మకర్త మలకల సూర్యారావు పూజాది కార్యక్రమాలు నిర్వహించగా అధిక సంఖ్యలో మహిళలు భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మలకల సూర్యారావు మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ తూర్పుగోదావరి శాఖ వారి ఆధ్వర్యంలో గోపూజ లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని పురాణకాలం నుండి మన హిందూ ధర్మం ప్రకారం గోవుకు విశిష్ట స్థానం ఇచ్చి పూజించడం మన సంప్రదాయం అని గోవులో సకల దేవతలు కొలువై ఉంటారని శాస్త్రాలు చెబుతున్నాయని, గోమయం, గోమూత్రం, ఆవు పాలు ఇలా గోవునుండి లభించే ప్రతీ వస్తువు పవిత్రమైనవిగా మనం భావిస్తామని ఇంత చక్కటి కార్యక్రమంలో పాల్గొనడం అద ృష్టంగా భావిస్తున్నాని అన్నారు. పూజానంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

అభివృద్ధిలో ముందంజ
- శాసన సభ్యులు గోరంట్ల



కోస్తాఎన్‌కౌంటన్, రాజమహేంద్రవరం సిటీ : స్థానిక 28వ డివిజన్ నందు ఆరవ విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పాల్గొని ప్రభుత్వం ప్రజల పక్షాన పనిచేస్తుందని, గతంలో ఏ ప్రభుత్వం ఇన్ని సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టలేదని ఆయన అన్నారు. రాబోయే కాలంలో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందిని తెలిపారు. ఈ వార్డు నందు 7 కోట్లు రూపాయల తో అభివృద్ధి పనులు చేపట్టటం జరిగిందని అన్నారు. 1000 రూపాయలు పింఛన్లు పొందుతున్న వారికి తోరలో 2వేలు పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకొంటుదాని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ యేయర్ వాసిరెడ్డి రాంబాబు, ఆర్యపురం బ్యాంక్ చైర్మన్ చల్లా శంకరరావు,కార్పోరేటర్ పల్లి నిర్మల, కోఆప్షన్ సభ్యులు మజ్జి పద్మావతి, శీలం గోవింద్,పురెడ్ల శేర్ఘుకుమార్,దాలిపర్తి వేమన, హౌసింగ్ ఏ.ఈ హైమావతి, మున్సిపల్ సెక్రటరీ శైలజావల్లి తదితరులు పాల్గొన్నారు.

వైసిపిలో చేరికలు



కోస్తాఎన్‌కౌంటర్, రాజమహేంద్రవరం రూరల్ : రాజమహేంద్రవరం రూరల్ శాటిలైట్ సిటీ గ్రామం నందు శుక్రవారం రాజమహేంద్రవరం పార్లమెంటు కో ఆర్డినేటర్ మార్గాన్ని భరత్ రామ్ రాజమహేంద్రవరం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస రావు రాజమహేంద్రవరం రూరల్ కోఆర్డినేటర్ ఆకులు వీర్రాజు ఆధ్వర్యంలో సుమారు 100 మంది యువకులు మహిళలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వీరికి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

కోడిపందాలు, గుండాట నిర్వహిస్తే చర్యలు

కోస్తా ఎన్‌కౌంటర్, గంగవరం : మండలం లో రానున్న సంక్రాంతి పండుగ సందర్భంగా అసాంఘిక కార్యకలాపాలు అయిన కోడి పందాలు, పేకాట, గుండాట జరుపరాదని కరపత్రాలు పంపిణీ చేసినట్లు గంగవరం పోలీసులు తెలిపారు. ఎవరైనా పై ఆజ్ఞలను ఉల్లంఘిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కోడి పందాలు నిర్వహించేవారిని ముందస్తుగా హెచ్చరించామని గంగవరం ఎస్ఐ రామలింశ్వరావు తెలిపారు.

సంస్కృతి ఉట్టిపడేలా... సంక్రాంతి సంబరాలు



కోస్తా ఎన్ కౌంటర్, సర్పవరం : తిమ్మాపురం పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి పిడుగు పాండురంగారావు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఉత్సాహంగా జరుపు కున్నారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా అధికారుల సమక్షంలో విద్యార్థులతో భోగిమంటలు వేసి పాటఆటలతో సంబరాలు జరిపేందుకున్నారు. ఒకపక్క విధులు నిర్వ హిస్తూనే మరోపక్క సిబ్బందితో, చిన్నారి విద్యార్థినీ విద్యా ర్థులతో సంక్రాంతి సంబరాలు నిర్వహించుకున్నారు. శుక్రవారం పంచాయతీ కార్యాలయం ఎదుట భోగి మంటలు వేసి తిమ్మాపురం పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విఆర్ఓ లు కలసి సంక్రాంతి సంబరాలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాండురంగారావు మాట్లాడుతూ విధులకు, సాంప్రదాయాలకు చాలా వ్యత్యాసం ఉందన్నారు. ప్రస్తుత సమా జంలో ఏ పండుగ ఎలా జరుపుకోవాలో కూడా తెలియడం లేదన్నారు. మనం నిర్వ హించుకుంటే నే పండుగలు మన పిల్లలకు తెలిసి వస్తాయన్నారు. ప్రతి ఒక్కరు ప్రతి ఒక్క పండుగను తప్పనిసరిగా నిర్వ హించుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు వీరలక్ష్మి, సోమేశ్వర రావు, ప్రధాన ఉపాధ్యాయులు సత్యనారాయణ, సిబ్బంది జియన దొరబాబు, శ్రీనివాసు, ఏఎన్ఎంలు, అంగన్వాడీలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



ఇంద్రపాలెంలో..



అమరావతి పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

కోస్తా ఎన్‌కౌంటర్, కడియం : కడియం కడియం మండలం దుళ్ళ గ్రామంలో అమరావతి హై స్కూల్ నందు శుక్ర వారం ముందస్తు సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు పాఠశాలలోని చిన్నారులు సంప్రదాయ వస్త్రధారణలో అలరించారు. విద్యార్థులచే బొమ్మల కొలువులు నిర్వహించారు అనంతరం ముగ్గుల పోటీల్లో విజేతలకు పాఠశాల కరస్పాం డెంట్ శేఖర్, పాఠశాల ప్రిన్సిపాల్ చంద్ర మోహన్ చేతుల మీదుగా బహుమతులు అందించారు.





సంక్రాంతి సంప్రదాయాలు.. ముగ్గుల పోటీ

కోస్తా ఎన్ కౌంటర్ కాకినాడ రూరల్ : ఇంద్రపాలెం గ్రామంలో సంక్రాంతి శోభ ముందుగానే వచ్చింది. ఉషోదయ మెరిట్ స్కూల్ ఆధ్వర్యంలో విద్యార్థులు విద్యార్థినులు అందమైన రంగవల్లులను తీర్చిదిద్దారు. దీంతో ప్రాంగణమంతా శోభాయమానంగా విరాజిల్లింది. సంక్రాంతి సంప్రదాయం ఉట్టిపడేలా అందమైన ముగ్గులను విద్యార్థులు వేసి అందరిని మన్నలను అందుకున్నారు.తెలుగు సాంప్రదాయాలు తగ్గట్టుగా విద్యార్థి విద్యార్థులు దుస్తులు ధరించి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.ముగ్గుల పోటి అనంతరం పాఠశాలలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా పాఠశాలలో సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నమని ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ ఇదయతుల్ల తెలిపారు. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుచుకున్న విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేశా రు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు విద్యార్థులు తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.



ఇంద్రపాలెంలో..



ఇంద్రపాలెంలో..





కాకినాడ ఆదిత్య బిఇడి కళాశాలలో సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్న దృశ్యం




ఇంద్రపాలెంలో..



భీమవరం మండలం చినఅమిరంలోని విజ్ఞాన భారతి పాఠశాలలో సంక్రాంతి సంబరాలు



వైద్య విజ్ఞాని.. యల్లా ప్రగడ



- మానవాళి ఆరోగ్యానికి ఆజన్మాంతం కృషి
- అద్భుత రోగ నిరోధక మందులను ఆవిష్కరించిన శాస్త్రవేత్త
- భారతదేశపు కీర్తి ప్రతిష్టలను విశ్వవ్యాపితం చేసిన వైద్య శిఖామణి
- ది మిరాకిల్ మ్యాన్ ఆఫ్ మెడిసిన్‌గా ప్రసిద్ధి



యల్లా ప్రగడ సుబ్బారావు.. ప్రపంచ ప్రఖ్యాత వైద్య శాస్త్ర పరిశోధకులు భారత దేశానికి చెందిన వైద్య శాస్త్రజ్ఞులలో ప్రసిద్ధి వ్యక్తి. ఆయన హార్వార్డ్ స్కూల్ ఆఫ్ ట్రాపికల్ మెడిసన్ నుండి డిప్లొమా పొందిన తరువాత, లెద్రలే ప్రయోగశాలలో చేరారు. యల్లాప్రగడ గారు రూపొందించి హెట్రజాన్ అనే మందు ప్రపంచ ఆరోగ్య సంస్థ చే బోదకాలు నివారణకు ఉపయోగించబడుతోంది. యల్లాప్రగడ సుబ్బారావు పర్యవేక్షణలో బెంజిమన్ డుగ్గర్ 1945లో ప్రపంచంలోనే మొదటి టెట్రాసైక్లిన్ యాంటీ బయాటిక్ "అరియోమైసిన్" ను కనుగొన్నారు. "పెస్క్" అను నతడు అసూయతో సుబ్బారావు గారు కనుగొన్న పరిశోధనలను వెలుగు చూడనీయక పోవడంతో సుబ్బారావు గారు కనుగొన్న "న్యూక్లియో టైడ్లన్" ను ఇతర పరిశోధనలతో కొన్ని సంవత్సరాల తరువాత కనుగొన వలసి వచ్చింది.

కొత్తగా కనుగొనిన శిలీంద్రానికి (ఫంగస్) సుబ్బారావు గారి గౌరవార్థం Subba Rao Myces Splendence అని పేరు పెట్టారు. 1947 సంవత్సరంలో అమెరికా పౌరసత్వం లభించినా, ఆయన భారత పౌరునిగానే ఉండిపోయారు.

బాల్యం – విద్యాభ్యాసం :

ఆయన పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో 1895, జనవరి 12న జన్మించారు. తండ్రి పేరు జగన్నాథం. ఎలిమెంటరీ, ఉన్నత పాఠశాల చదువులు పూర్తి చేసేట ప్పటికి తండ్రి చిరు ఉద్యోగిగానే రిటైర్ అయ్యాడు. ఇక, ఈయనను చదివించడానికి తండ్రి వెనుకంజ వేయగా తల్లి పట్టుబట్టి ఈయనను రాజమండ్రికి పంపించి మెట్రిక్యులేషన్ పరీక్ష చదివించారు. ఫెయిలయ్యారు. ఇంతలో తండ్రి మర ణించారు. తల్లి పట్టుదలతో మద్రాసుకు పంపదల్చగా చేత చిల్లిగవ్వ లేదు. పుస్తెలు అమ్మి కొడుకు చదువుకు ఇచ్చింది. మద్రాసు హిందూ ఉన్నత పాఠశాలలో చేరి, చదువులో ముందడుగు వేశాడు. పేదరికంలో విద్యాపరమైన నైరా శ్యంతో కూడా భవిష్యత్తు పట్ల ఆత్మవిశ్వాసంతో వర్తమాన ఇబ్బందులను అధిగమించే సాహసం ఈయనకు బాల్యంలోనే అబ్బింది. సంఘ సంస్కర్త చిలకమర్తి లక్ష్మీనరసింహం గారి ప్రభావం ఈయన మీద బాగా పొడ సూపింది. మద్రాస్, మైలాపూర్ లోని రామకృష్ణ మిషన్ వైపు కూడా ఆకర్షితుడయ్యారు. వైద్యం నేచి, మిషన్ లో చేరి సన్యాసిగా అందరికీ వైద్య సేవలు అందించాలన్న ఆలో చన కూడా చేశారు. తన ఆలోచనను వివరింపగా, ససే మిరా అంగీకరించలేదు. బంధువుల సహకారంతో మద్రాసు మెడికల్ కాలేజీ ఇంటర్మీడియట్ డిస్టెంక్షన్ లో పాసయిన ఈయనను చేర్చిందింది. ఈ ఘటన చరిత్ర గతిని మార్చి వేసింది. మిత్రులు మరియు కస్తూరి సూర్య నారాయణ మూర్తి గారి సహకారంతో చదువు కొన సాగించారు. తరువాత కాలంలో వారి కుమార్తెను వివాహం చేసుకున్నారు.

దేశ స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో విదేశీ దుస్తులను బహిష్కరించి, ఖద్దరు దుస్తులతో కాలేజీకి వెళ్ళిన ఈయన కాలేజీ అధికారుల ఆగ్రహానికి గురయ్యారు. ఇంతలో మరో దుర్ఘటన జరిగింది. అత్యంత సన్నిహితుడైన పెద్దన్నయ్య పురుషోత్తం భయంకరమైన "స్ప్రూ" వ్యాధితో మరణించాడు. ఈ బాధ నుండి కోలుకోలేకముందే, వారం రోజుల వ్యవధిలో మరో సోదరుడు కృష్ణమూర్తి కూడా ఇదే వ్యాధికి బలయ్యాడు. ఈ రెండు మరణాలు ఈయనను తీవ్ర మనోవేదనకు గురిచేశాయి. ఎంతటి శ్రమపడి అయినా ఈ వ్యాధికి మందు కనుగొనాలని గట్టిగా నిర్ణయించుకున్నారు. ఆర్థిక ఒత్తిడి ఎంతగా ఉన్నా, ఎన్ని అవరోధాలు ఎదురైనా చదువు కొనసాగించాలని నిశ్చయించుకున్నారు మద్రాసు ఇండియన్ మెడికల్ కాలేజీలో ఎల్.ఐ.ఎం. చేసి, కార్పొరేషన్ ఆయుర్వేద హాస్పటల్ లో నెలకు అరవై రూపాయల జీతం మీద పనిచేశారు . విదేశాలకు వెళ్ళి పరిశోధనలు చేయాలని వైద్యశాస్త్రాన్ని శోధించి, పరిశోధించి అనేక రహస్యాలను వెలికి తీయాలనే దృఢ కాంక్షను రోజు రోజుకీ బలపరచుకున్నార. తన మామ గారి ఆర్థిక సహాయం తో 1922 లో అమెరికా వెళ్ళారు.

విద్య విజ్ఞాన మనగానే –ఆధునిక వైద్యంగా నిలదొక్కుకున్న అల్లోపతి వైద్య విధానంలో కొద్దిమంది కైనా సహజంగా స్ఫురించే పేరు, ప్రజానీకం తప్పక తెలుసుకోవలసిన పేరు డాక్టర్ సుబ్బారావు గారు యల్లాప్రగడ (1895–1946). రోగనివారణ, నిర్ధారణ, నియంత్రణల త్రిభుజంలో ప్రజారోగ్యమే పరమార్థంగా అవిశ్రాంత పరిశోధనలో తపించి తరించిన అపర ధన్వంతరి. అసలు పుట్టుకే పేదరికంలో, గోదావరి జిల్లాలో, బహుకుటుంబీకుడుగా, అంతంత మాత్రపు ఆర్థిక వనరులతో, వెర్రి మొర్రి ఆలోచనలతో శ్రద్ధచూపక రెండు సార్లు మెట్రిక్ తప్పి కూడా, సేవాసక్తికి వైద్యం సూటిగా సహకరించగలదని నమ్మి, కష్టపడి ఎంబీబీఎస్‌లో ప్రవేశం సాధించారు సుబ్బారావు గారు.

ఒక్కసారి చదివితే పొల్లుపోకుండా గుర్తుంచుకోగల అసాధారణ ధారణ తన సొత్తయి కూడా, ఆవహించిన స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తి పుణ్యమా అని ఎల్ఎమ్ఎస్ డిప్లొమాతో సరిపెట్టు కోవలసి వచ్చింది. వైద్యవిద్య పూర్తి అవడానికి ఆర్థికంగా ఎన్నో అవస్థలు పడవలసి వచ్చింది. తన ఇద్దరు సోదరులు ట్రాపికల్ స్ప్రూయె వ్యాధి వల్ల మరణించగా తను మాత్రం డాక్టర్ ఆచంట లక్ష్మీపతి వైద్యం వల్ల ఆ వ్యాధి బారి నుంచి రక్షింపబడ్డాడు. ఈ అనుభవాలతో తను ట్రాపికల్ మెడిసిన్‌లో ఉన్నత విద్యకై హార్వర్డ్ మెడికల్ స్కూల్(బాస్టన్, అమెరికా)లో ప్రవేశం కొరకు చేసిన ప్రయత్నాలు ఫలించగా –నానా అగచాట్లు పడి బోస్టన్ నగరం చేరుకొన్నారు.

అక్కడి ప్రొఫెసర్ల దయతో, ఆయాచితంగా అందివచ్చిన సహాయంతో, తినీ తినక, అనేక కష్ట నష్టాలు ఓర్చుకొని చదువులో గట్టెక్కారు. కనీస అవసరాలకై రోగుల బెడ్ పాన్స్ క్లీన్ చేయడానికి కూడా సిద్ధ పడ్డారు. హార్వర్డ్‌లో దాదాపు 17ఏళ్ళు పనిచేసిన ఫ్యాకల్టీ పొజిషన్ ఇవ్వలేదు. తనకు పీహెచ్‌డీ వుండి కూడా. ఫ్యాకల్టీ పొజిషన్ ఉంటే పరిశోధనకు వనరుల వెసులుబాటు సౌకర్యం ఉండేది. పరిశోధనా వనరులకై ప్రాధాన్యతల స్వేచ్ఛకై సుబ్బారావు గారు పరితపించేవారు.

వైద్యునిగా అమెరికా వీసా పొంది, రసాయన శాస్త్రవేత్తగా కూడా చదువు ద్వారా అర్హత గడించారు. అయినప్పటికీ రెండవ ప్రపంచ యుద్ధకాలంలో ఎక్కడ ఏ చిన్న కారణం వల్ల తిరిగి పంపించ బడతానేమోనని భయపడేవారు. పరిశోధనా సౌక ర్యాల గురించే తన తపన. జీతం, జీవితం కంటే పరిశోధనకే ప్రథమ ప్రాధాన్యం. 1940లో లెడర్లేలేబోరేటరీసకు మారి కొన్నేళ్ళు చికాకు పరిచే ద్వేష పూరిత భేదాలు భరించి, చివరకు పరిశోధనా సంచాలకుడై అనేక దివ్యౌషధాలను, ప్రక్రియలను సుబ్బారావు గారు ఆవిష్కరించారు. 1948ఆగస్టులో చీకటిలో చినుకులా రాలిపోయాడు అనూహ్యంగా, అకస్మాత్తుగా.

సుబ్బారావు గారు సాధించిన విజయాలు చాలా మౌలిక మైనవిగా వైజ్ఞానిక లోకం గుర్తించింది. దాదాపు 100కు పైబడి పరిశోధనా పత్రాల రచయితగా, విజయాన్ని వ్యక్తిగత సాఫల్యంగా కాక తన బృందపు సామూహిక విజయంగా స్వీకరించిన విశాల హృదయులు. అమెరికాలోని పరిశోధనా వనరులను తను వాడుకోగలిగినందునే ఇదంతా సాధ్యమైనదని మాత్రం గుర్తించవలసి వుంటుంది. వైద్య విజ్ఞాన రంగంలో సుబ్బారావు గారు ప్రధాన విజయాలు: రక్తంలో భాస్వరాన్ని అంచనా వేయటం, ఫోలిక్ ఏసిడ్‌ని శరీరం వెలుపల తయారుచేయటం, విటమిన్ బి–12ని వేరుచేయటం, ఆహారం –శక్తి సమీకరణం, ప్లేగు, మలేరియా ఫైలేరియాసిస్, గుండె జబ్బు, సొరియాసిస్, కేన్సర్, ఆస్మాలకు మందులు కొనగొనడం ఇత్యాదులు. 1948లో ఆరోమైసిన్ అన్న బహుళ ప్రయోజనకారి అయిన యాంటీ బయాటిక్ ఆవిష్కరణ సుబ్బారావు గారి పరిశోధనా ఫలితాలు అన్నిటిలోకి తలమానికంగా భావించారు. ఆరోమైసిన్‌తో వైజ్ఞానిక లోకం సుబ్బారావు గారికి నోబెల్ బహుమతి వస్తుందనుకొన్నారు. కానీ నోబెల్ బహుమతికై తన పేరు పరిశీలించినట్లు వినలేదు. కాగా స్టాక్‌హోంలోని వైద్య రంగపు నోబెల్ కమిటీ కార్యాలయంలో సుబ్బారావు చిత్తరువు పెట్టబడినట్లు (బహుశా మరణం తరువాత) తెలియరావటం ఆశ్చర్యకరమైన ఒక పరిణామం. సుబ్బారావు ఇన్ని విజయాల వెనుక పడ్డ వేదన చాలావరకు అరణ్య రోదనగానే నిలిచిపోయింది. మేధో సంపత్తులను జాతి, వర్ణ భేదాలకు అతీతంగా గుర్తించే స్థాయికి నాటి అమెరికా ఎదగలేదు. వర్ణ వివక్షకు, జాత్యహంకారానికి గురికాబడ్డారు. వ్యక్తి పరంగా పేదరికం నుంచి వచ్చి, పేద బానిస దేశానికి చెందిన వ్యక్తిగా ఎన్ని అవమానాలకు గురైనాడో తన మేధో సంపత్తి, దీక్షాదక్షతల వల్ల సాటి వారిలో ఎంతటి ఈర్ష్యా సూయలు ప్రేరేపింపబడ్డాయో. అయినా కష్టనష్టాలను ఓరిమితో సహించి అవమానాలు దిగమింగుకొని సాధ్యమైనంతలో అలాంటి పరిస్థితులకు తావియ్యకుండా అహం స్వాతిశయం ఛాయలకైనా పోకుండా, వినయ నమ్రతలకు ప్రతిరూపమై పనిలో నిమగ్నుడై గడిపేవాడు. అంతరాంతర దగ్ధమై బూడిదయ్యాడేమో, యీ మనో ఘర్షణల మధ్య. తన మందులంత ప్రసిద్ధికాలేదు సుబ్బారావు.

అతి సామాన్యంగా బతుకుతూ అత్యంత శ్రద్ధాసక్తులతో పరిశోధనలో తలమునకలవుతూ వినయ శీలిగా, మాన్యుడయిన భారతీయ కర్మయోగి ఆయన. సగం జీవితం దారిద్ర్యంలో బాధపడినా, మిగిలిన సగం ప్రజ్ఞా పాటవాలకు దీక్షా దక్షతలకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచిపోయారు. ప్రపంచ వ్యాప్తంగా మానవులు సగటు ఆయుర్ధాయం పొడిగింపబడటంలో ఈ వైద్య విజ్ఞాన వైతాళికుని పాత్ర సాటిలేనిది. కనుకనే యావద్మానవాళికి ప్రాతఃస్మరణీయుడు. అందుకే గత శతాబ్దపు వైద్య విజ్ఞానపు ప్రతిభామూర్తులలో ఒకరిగా కీర్తి గడించారు. మహాద్భుత మందుల మాంత్రికుడిగా తనని వైద్య విజ్ఞాన విశ్వ వేదికల మీద గుర్తించారు. జాతికి గర్వకారణమైన సుబ్బారావు గారి జీవితం యువతకు ఎంతైనా స్ఫూర్తిదాయకం.

పరిశోధనలు :

హార్వర్డ్ స్కూల్ ఆఫ్ ట్రాపికల్ మెడిసిన్ నుండి డిప్లొమా పొందిన తర్వాత, హార్వర్డ్ లో తనకు ఆచార్య పదవి తిరస్కరించడము వలన ఈయన లెడర్లీ ప్రయోగశాలలో చేరాడు. ఈయన రూపొందించిన హెట్రజాన్ అను డ్రగ్ ప్రపంచ ఆరోగ్య సంస్థచే ఫైలేరియాసిస్ (బోదకాలు వ్యాధి) నివారణకు ఉపయోగించబడింది. సుబ్బారావు పర్యవేక్షణలో బెంజమిన్ దుగ్గర్ 1945లో ప్రపంచములోనే మొట్టమొదటి టెట్రాసైక్లిన్ యాంటీబయాటిక్ అయిన ఆరియోమైసిన్ను కనుగొనెను.

సుబ్బారావు సహచరుడు మరియు 1988లో గెర్ట్రూడ్ ఎలియాన్తో కలిసి వైద్య శాస్త్ర నోబెల్ బహుమతి పంచుకొన్న జార్జ్ హిచ్చింగ్స్ మాటల్లో: "ఫిస్క్, అసూయతో సుబ్బారావు యొక్క పరిశోధనలను వెలుగు చూడనీయక పోవడము వలన సుబ్బారావు కనుగొనిన కొన్ని న్యూక్లియోటైడ్లను అనేక సంవత్సరాల తర్వాత ఇతర పరిశోధకులచే తిరిగి కనుగొనవలసి వచ్చినది".


కొత్తగా కనుగొనిన ఒక శిలీంధ్రము (ఫంగస్) నకు ఈయన గౌరవార్థము సుబ్బారోమైసిస్ స్ప్లెండెన్స్ (%Subbaromyces splendens%) అని నామకరణము చేశారు. 1947లో అమెరికా పౌరసత్వమునకు అర్హత పొందినా సుబ్బారావు తన జీవితాంతము భారతీయ పౌరునిగానే మిగిలిపోయాడు. తన జీవితమును మొత్తము వైద్య శాస్త్ర పరిశోధనకు అంకితము చేశాడు.

మరణం :

డాక్టర్ యల్లాప్రగడ 'కరోనరి త్రాంబసిస్' వ్యాధితో 1948 ఆగష్టు 9వ తేదిన అమెరికాలో కన్నుమూశారు. లెడర్లీ వైద్యపరిశోధనా కేంద్రం ముఖ ద్వారం దాటిన తర్వాత పెద్ద కాంస్య ఫలకంపై ఉన్న డా. యల్లాప్రగడ సుబ్బారావుగారి చిత్రం క్రింద "యల్లాప్రగడ సుబ్బారావు – 1886–1948 పరిశోధకులు, విద్యావేత్త, తత్వవేత్త, దయామయుడు. లెడర్లీ పరిశోధనా సంస్థ డైరెక్టర్." అన్న వాక్యాలు ఆయన జ్ఞాపకార్థం ఉంచింది. అంతే కాకుండా ఈ ప్రముఖ భారతీయ వైద్యుని పట్ల గౌరవసూచకంగా బొంబాయిలోని బల్సార్‌లో నిర్మించిన తమ ప్రయోగశాలకు డా. యల్లాప్రగడ సుబ్బారావు సంస్థ అని నామకరణం చేశారు లెడర్లీ సంస్థ వారు.

అంతటి మేధో భాస్కరుని స్మృతి మరుగున పడవలసిందేనా? పదిలపరచుకోవడం మన కనీస ధర్మం కాదా? తన జీవితాదర్శాలకు చేరువైన అర్థవంతమైన అవకాశం రావాలి కదా. అలాంటి అరుదైన అవకాశం తలుపు తట్టింది. మంగళగిరి సమీపంలో 2016 లో శంకుస్థాపన చేయబడిన వైద్య విజ్ఞాన సంస్థ రూపంలో, వైద్య విజ్ఞానంతో మమేకమైన సుబ్బారావు గారి జీవితానికి ఈ సంస్థ సరైన స్మృతి చిహ్నం కాగలదని. మూడు నాలుగు సంవత్సరాలలో నిర్మాణం పూర్తిచేసుకొని ఉన్నత ప్రమాణాలతో అధునాతన వైద్య సేవలు అందించబోతున్న యీ సంస్థకు, విశ్వ వైద్య రంగానికి డాక్టర్ సుబ్బారావు అందించిన అమూల్యమైన సేవలకు గుర్తింపుగా 'డాక్టర్ సుబ్బారావు యల్లాప్రగడ అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ'గా నామకరణం చేయాలని ఆశిద్దాం.

(జనవరి 12 యల్లాప్రగడ సుబ్బారావు జయంతి సందర్భంగా)



బళ్ళా శ్రీనివాసరావు
పిఎంపి అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,
రాజమహేంద్రవరం.

Printed, Published and Owned by **Jillella Kaladhara Babu,** Published at D.No. 4-15 Subbaraopeta, Rajahmundry, PIN CODE :533103, East Godavari District, Andhra Pradesh and Printed at Neo Press D.No.6-84, Saibaba Puntha Road, Hukumpet, Rajahmundry, PIN CODE :533103, East Godavari District. Andhra Pradesh. Editor : **Jillella Kaladhara Babu**, RNI No. 74435/2016. Ph. 8919754345. Email : costaencounter@gmail.com. AP POSTAL H/RMY/101/2018-20